మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 93474 45050


రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :35 ఎడిటర్: గౌడిశాల సోమయ్య సోమవారం 01-07-2024 పేజీలు :4 వెల : 2రూ

## కాంగ్రెస్ సర్కార్ పై కేంద్ర మంత్రుల విమర్శలు..



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ పై కేంద్ర మంత్రులు విమర్శలు చేశారు. పార్టీ ఫిరాయింపులపై ఒకరు, నిధుల కేటాయింపులపై మరొకరు సీఎం రేవంత్ సర్కార్ ను టార్గెట్ చేశారు. కేంద్ర మంత్రులుగా బాధ్యతలు స్వీకరించిన తరువాత తెలంగాణలో అధికారమే లక్ష్యంగా దృష్టి సారించారు. అందుకు తగ్గ కార్యాచరణను రూపొందిస్తూ ముందుకు సాగుతున్నారు. 2029లో తెలంగాణలో ఎలాగైనా అధికారంలోకి వచ్చి తీరతామన్న ధీమాను వ్యక్తం చేస్తున్నారు. అందులో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై విరుచుకుపడ్డారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. కేసీఆర్ బాటలోనే కాంగ్రెస్ నడుస్తూ.. ఫిరాయింపుల్ని 2లో

## క్రికెట్ అభిమానులకు పండగే..




**నమస్తే హైదరాబాద్ :** బీసీసీఐ సహకారంతో రాష్ట్రంలో క్రికెట్ సర్వతోముఖాభివృద్ధికి హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) కొన్ని విప్లవాత్మక నిర్ణయాలను తీసుకుంది. 2లో

# సీఎం రేవంత్ కొత్త టీంపై కసరత్తు



**నమస్తే హైదరాబాద్ :** పార్లమెంటు ఎన్నికల సమరం ముగియడంతో మంత్రి వర్గ విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టి సారించారనే వార్తలు వస్తున్నాయి. కేబినెట్ కూర్పుపై ఢిల్లీలో పార్టీ అగ్ర నేతలతో కసరత్తు చేస్తున్నారనే ప్రచారం కూడా సాగుతోంది. అయితే ఇచ్చిన బాధ్యతను నెరవేర్చినందుకు కీలక నేతకు మంత్రి పదవి వరిస్తుందా ? అనే చర్చ జరుగుతోంది. ఆయన అనుచరులు మాత్రం ఈసారి తమ నేతకు అమాత్యయోగం గ్యారంటీ అనే ఆశతో ఉన్నారట. అసెంబ్లీ ఎన్నికల్లో మంచి విజయం సాధించిన కాంగ్రెస్.. పార్లమెంటు ఎన్నికల్లో మాత్రం ఆశించిన ఫలితాలు రాబట్టుకోలేకపోయింది. పార్లమెంట్ ఎన్నికల పోరు ముగియడంతో ఇక కేబినెట్ విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టి పెట్టారని చర్చ జరుగుతోంది. ఇటీవల ఢిల్లీ పర్యటనలో సీఎం రేవంత్ పార్టీ అధినేతలతో దీనిపై చర్చించి కసరత్తు చేశారనే వార్తలు వినిపించాయి. ప్రస్తుతం సీఎం సహా కేబినెట్‌లో 12 మంది ఉన్నారు. మరో ఆరుగురికి విస్తరణలో ఛాన్స్ దక్కనుంది. ప్రస్తుతం మంత్రి వర్గంలో రేవంత్ సహా నలుగురు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు ఉన్నారు. మంత్రివర్గ విస్తరణలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఒకరికి ఈసారి అవకాశం దక్కవచ్చని సమాచారం. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డితోపాటు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన మాజీమంత్రి సుదర్శన్‌రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి.ఉమ్మడి నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ బ్రాండ్ ఇమేజ్‌కు కేరాఫ్ అడ్రస్‌గా కోమటిరెడ్డి బ్రదర్స్ ఉన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి 2009లో భువనగిరి ఎంపీగా, ఆ తర్వాత నల్లగొండ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా విజయం సాధించారు. 2018లో కాంగ్రెస్ తరఫున మునుగోడు నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ తర్వాత బీజేపీ చేరిన రాజగోపాల్ రెడ్డి తిరిగి అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌లో చేరి 2023లో మునుగోడు నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. పార్టీలో చేరే సమయంలో మంత్రి పదవి ఆఫర్ ఇచ్చిందట అధిష్టానం. ఇప్పటికే సీఎం రేవంత్ మంత్రి వర్గంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి రాజగోపాల్ రెడ్డి సోదరుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డితోపాటు ఉత్తమ్ కుమార్ రెడ్డిలు ఉన్నారు. రాజగోపాల్ రెడ్డి సతీమణి లక్ష్మీకి భువనగిరి పార్లమెంటు టికెట్ ఆశించినప్పటికి సీఎం రేవంత్ సన్నిహితుడు చామల కిరణ్ కుమార్ రెడ్డికి టికెట్ దక్కింది. ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ ఇన్చార్జిగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని పార్టీ అధిష్టానం నియమించింది. చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించుకురావాలని అధిష్టానం రాజగోపాల్ రెడ్డికి టాస్క్ ఇచ్చింది. ఎన్నికలకు కొత్తయిన చామల కిరణ్ గెలుపు బాధ్యతను రాజగోపాల్ రెడ్డి అన్ని తానై భుజాన వేసుకున్నారు. పార్టీ ఇచ్చిన టాస్క్‌ను సక్సెస్ ఫుల్‌గా పూర్తి చేసి 2.86 లక్షల ఓట్ల మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించారు.పార్టీ ఇచ్చిన టాస్క్‌ను సక్సెస్ చేసినందుకు తన కోరికను తీర్చాలని అధిష్టానాన్ని రాజగోపాల్ రెడ్డి కోరుతున్నారట. పార్లమెంట్ ఎన్నికల ఫలితాల తర్వాత మంత్రి పదవి కోసం ఢిల్లీలో అగ్ర నేతలను రాజగోపాల్ రెడ్డి కలిశారని టాక్. పార్టీలో ఒకేసారి చేరిన జూపల్లి, పొంగులేటిలకు మంత్రి పదవులు దక్కి తనకు రాకపోవడంతో రాజగోపాల్ రెడ్డి అనుచరులు నిరాశతో ఉన్నారు. పార్టీలో చేరిక సమయంలో తనకు మంత్రి పదవిపై అధిష్టానం హామీ ఇచ్చిందని.. ఆయన గుర్తు చేస్తున్నారట. సోదరుడు వెంకటరెడ్డి మంత్రి పదవి..తనకు ఏమాత్రం అడ్డం కాదని భావిస్తున్నారట. తనకు హోం మంత్రి పదవి ఇస్తే అవినీతికి పాల్పడిన బీఆర్ఎస్ నేతలను జైల్లో పెడతానని గతంలో సెన్సేషనల్ 2లో


## తెలంగాణ డీఎస్సీ పరీక్షల తేదీలు వచ్చేశాయ్..




**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, జూన్ 30: తెలంగాణ ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించి రాత పరీక్షల తేదీలపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. తాజాగా విద్యాశాఖ డీఎస్సీ పరీక్ష తేదీలకు సంబంధించి పూర్తి షెడ్యూల్‌ను వెల్లడించింది. షెడ్యూల్ ప్రకారం.. జులై 18 నుంచి ఆగస్టు 5వ తేదీ వరకు డీఎస్సీ పరీక్షలు ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్నారు. సబ్జెక్టులు, పోస్టుల వారీగా పరీక్షల తేదీలతో కూడిన పూర్తిస్థాయి షెడ్యూల్‌ను జూన్ 28న పాఠశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన విడుదల చేశారు. ఇప్పటికే అభ్యర్థులు పోటాపోటీగా ప్రిపరేషన్‌ను సాగిస్తున్నారు. 2లో


## బీఆర్ఎస్ బాస్ నెక్స్ట్ ప్లాన్ ఏంటి..

**నమస్తే హైదరాబాద్ :** బీఆర్ఎస్ ఎమ్మెల్యేల్లో ఎంతమంది కారు దిగతారు? కేసీఆర్‌కి హ్యాండ్ ఇస్తున్న ఎమ్మెల్యేల జాబితాలో ఇంకెంతమంది ఉన్నారు? బీఆర్ఎస్ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ప్లాన్ వర్కవుట్ అవుతుందా? కాంగ్రెస్ ప్లాన్‌కు కేసీఆర్ దగ్గరున్న విరుగుడు వ్యూహం ఏమిటి? తెలంగాణ పాలిటిక్స్‌లో దీనిపై ఎలాంటి చర్చ జరుగుతోంది? అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తరువాత రాజకీయంగా ఇబ్బందిపడుతూ వస్తున్న బీఆర్ఎస్.. పార్లమెంట్ ఎన్నికల్లో వైఫల్యం తరువాత మరింత ఉక్కిరిబిక్కిరి అవుతోంది. గత కొన్ని రోజులుగా కొందరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరుతుండటం రాజకీయంగా కారు పార్టీని కుదిపేస్తోంది. ఇప్పటికే ఆరుగురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. మరోవైపు బీఆర్ఎస్ఎల్పీని విలీనం చేసుకుంటామంటూ కాంగ్రెస్ పార్టీ నేతలు పదే పదే స్టేట్‌మెంట్లు ఇస్తున్నారు. దీంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో కన్ఫ్యూజన్ మొదలైంది. పార్టీ ఎమ్మెల్యేల్లో ఎవరు ఎప్పుడు వెళ్లిపోతారో తెలియని పరిస్థితి. ఎమ్మెల్యేల ఫిరాయింపులకు అడ్డుకట్ట వేసేందుకు బీఆర్ఎస్ నాయకత్వం స్వయంగా రంగంలోకి దిగింది. పార్టీ ఎమ్మెల్యేలతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఫామ్ హౌస్‌లో ఎమ్మెల్యేలతో భేటీ అవుతూ.. పార్టీ మారొద్దని సూచిస్తున్నారు. వచ్చేది మన ప్రభుత్వమే వారికి భరోసా



ఇస్తున్నారు. బీఆర్ఎస్ నాయకత్వం ఇంతలా ప్రయత్నిస్తున్నా.. కాంగ్రెస్‌లోకి ఫిరాయింపులు మాత్రం ఆగడం లేదు. దీంతో పార్టీ మారే ఎమ్మెల్యేలపై అప్రమత్తంగా ఉండాలని పార్టీ నేతలకు సూచించారు కేసీఆర్. అయితే కాంగ్రెస్ చెబుతున్నట్టుగా బీఆర్ఎస్ఎల్పీని కాంగ్రెస్‌లో విలీనం చేసుకోవాలంటే మరో 20 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకోవాల్సి ఉంటుంది. దీంతో కాంగ్రెస్ పార్టీతో ఎవరెవరు టచ్‌లో ఉన్నారు.. ఎవరెవరు గతంలో సీఎంతో భేటీ అయ్యారు.. అని లెక్కలు వేస్తోంది బీఆర్ఎస్. గతంలో కాంగ్రెస్‌లో పని చేసిన ఎమ్మెల్యేలు తిరిగి పార్టీలోకి రావాలని ఆహ్వానాలు పంపుతోంది కాంగ్రెస్. ఈ సమాచారం బీఆర్ఎస్ దగ్గర 2లో

## బంగారం కొనాలనుకుంటున్నారా..?



గతంలో ఎన్నడూ లేనంతగా బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు పరుగులు పెడుతున్నాయి. ఈ క్రమంలోనే ఇటీవల ధరలు కొంతమేర తగ్గి ఉపశమనాన్ని కలిగించాయి.. ఆల్ టైం రికార్డుకు చేరిన ధరలు.. తగ్గడంతో పసిడి ప్రియులు కొనేందుకు ఆసక్తి చూపుతున్నారు. తాజాగా.. బంగారం వెండి ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. ఆదివారం (జూన్ 30 2024) ఉదయం ఆరు గంటల వరకు నమోదైన ధరల ప్రకారం.. 24 క్యారెట్ల 10గ్రాముల బంగారం ధర పసిడి ధర 72,280 గా ఉండగా.. 22 క్యారెట్ల గోల్డ్ 66,250 గా ఉంది.. వెండి ధర కిలో రూ.90,000లుగా ఉంది. దేశంలోని ప్రధాన నగరాల్లో గోల్డ్, సిల్వర్ రేట్లు ఎలా ఉన్నాయో ఇప్పుడు చూడండి.. 2లో

# సీఎం రేవంత్ కొత్త టీంపై కసరత్తు..

కామెంట్స్ చేశారు. మలివిడత మంత్రివర్గ విస్తరణపై కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. మంత్రి పదవికి కొద్ది దూరంలో మాత్రమే ఉన్నానంటూ ఆయన క్యాడర్‌కు సంకేతాలు ఇస్తున్నారట. తాను కూడా మంత్రి అవుతానంటూ రాజగోపాల్ రెడ్డి ధీమాతో ఉన్నారట. పార్టీ అప్పగించిన బాధ్యతను సమర్ధవంతంగా నెరవేర్చానంటూ రాజగోపాల్ రెడ్డి చేసిన కీలక వ్యాఖ్యలు ఆసక్తిని రేపుతున్నాయి. మునుగోడు ప్రజలకు త్వరలో పార్టీ అధిష్టానం శుభవార్త చెబుతుందని ఆయన చెప్పారు. పార్టీ ఏ బాధ్యత ఇచ్చిన తాను స్వీకరిస్తానని చెప్పారు. రాజగోపాల్ రెడ్డి సొంత గూటికి వచ్చిన తర్వాతే అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లా మొత్తాన్ని కాంగ్రెస్ స్వీప్ చేసిందని ఆయన అనుచరులు గుర్తు చేస్తున్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కృషి వల్లే భువనగిరిలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గెలిచాడని ఆయన అనుచరులు చెబుతున్నారు. పార్టీ ఇచ్చిన బాధ్యతను నెరవేర్చినందుకు రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. దీంతో ఇప్పుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రివర్గంలో ఫైనల్‌గా అవకాశం దక్కుతుందా లేదా అనేది పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది.

# తెలంగాణ డీఎస్సీ పరీక్షల తేదీలు వచ్చేశాయ్..

ఈ పరీక్షలకు సంబంధించి త్వరలోనే హాల్ టికెట్లు కూడా వెలువడనున్నాయి.కాగా ఈ ఏడాది ఫిబ్రవరిలో మొత్తం 11,062 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైన సంగతి తెలిసిందే. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ పోస్టులకు 2.79 లక్షల దరఖాస్తులు వచ్చాయి. అయితే నోటిఫికేషన్ విడుదల సమయంలోనే జులై 17 నుంచి 31 వరకు పరీక్షలు ఉంటాయని విద్యాశాఖ తాత్కాలిక పరీక్షల తేదీలను వెల్లడించింది. ఆ తర్వాత సబ్జెక్టుల వారీగా పూర్తి షెడ్యూల్ విడుదల చేయడంలో విద్యాశాఖ ఆలస్యం చేయడంతో అభ్యర్థుల్లో కొంత గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో కొత్త తేదీలు వెలువడ్డాయి. దాదాపు తొలుత ప్రకటించిన షెడ్యూల్‌నే ఖరారు చేసినా.. పరీక్షల తేదీలు కొద్దిగా మారాయి. జులై 17 నుంచి మొత్తం 13 రోజులపాటు పరీక్షలు జరగనున్నాయి. అయితే జులై 21, 27, 28, 29, ఆగస్టు 3, 4 తేదీల్లో మాత్రం ఎటువంటి పరీక్షలు లేవు. జులై 18న స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టడీస్, ఫిజిక్స్, పీఈటీ సబ్జెక్టులతో పరీక్షలు ప్రారంభమవుతాయి. ఆగస్టు 5న లాంగ్వేజ్ పండిట్(హిందీ)తో పరీక్షలు ముగుస్తాయి. రోజుకు రెండు షెషన్ల చొప్పున పరీక్షలు జరుగుతాయి. ఆన్‌లైన్ జరిగే ఈ పరీక్షలు ఏ మాధ్యమం, ఏ రోజు, ఏ జిల్లాల వారికి ఏ పరీక్ష అనే వివరాలను షెడ్యూల్‌లో వివరంగా పొందుపరిచారు. మొత్తం 11,062 ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి రాష్ట్రవ్యాప్తంగా

# బంగారం కొనాలనుకుంటున్నారా..?

తెలుగు రాష్ట్రాల్లోనూ గోల్డ్, సిల్వర్ రేట్స్ మారుతున్నాయి. 22 క్యారెట్ల బంగారం ధర రూ. 66,250గా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 72,280గా ఉంది. విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ. 66,250గా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 72,280గా ఉంది.

ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఇలా..

ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.66,400, 24 క్యారెట్ల ధర రూ.72,420 గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.66,250, 24 క్యారెట్లు రూ.72,280, చెన్నైలో 22క్యారెట్లు రూ.66,850, 24 క్యారెట్లు రూ.72,930, బెంగళూరులో 22క్యారెట్ల రేటు రూ.66,250, 24 క్యారెట్లు రూ.72,280గా ఉంది.

# బీఆర్ఎస్ బాస్ నెక్స్ట్ ప్లాన్ ఏంటి..

కూడా ఉంది. దీంతోపాటు గతంలో రేవంత్‌తో పని చేసిన ఎమ్మెల్యేలు, ఆయనతో సన్నిహితంగా ఉండే ఎమ్మెల్యేలు పార్టీ మారే అవకాశం ఉందని కారు పార్టీ పెద్దలు అంచనా వేస్తున్నారు. అయితే ఎలాగైనా బీఆర్ఎస్ఎల్పీని కాంగ్రెస్‌లో విలీనం అయ్యే పరిస్థితి రానివ్వకూడదని భావిస్తున్నారు కేసీఆర్. ఇప్పటికే ఆరుగురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరిపోయారు. మరో 20 మంది కాంగ్రెస్ కండువాలు కప్పుకుంటే తప్ప బీఆర్ఎస్ఎల్పీ కాంగ్రెస్‌లో విలీనం అయ్యే అవకాశం ఉండదు. ఈలోగా పార్టీ మారిన ఎమ్మెల్యేలపై ఫిరాయింపుల చట్టం అమలయ్యేలా.. సుప్రీంకోర్టుకు వెళ్లాలని పార్టీ నిర్ణయించింది. దీంతోపాటుగా అనేక అంశాల్లో ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత కనిపిస్తుందని పార్టీ భావిస్తోంది. దీంతో ప్రభుత్వం మీద పెన్షన్లు, రైతు భరోసా, వడ్లకు బోనస్ ఇలాంటి అంశాలపై ఒత్తిడి తెస్తే పార్టీ నుంచి చేరికలు కూడా ఆగిపోతాయని బీఆర్ఎస్ నేతలు ఆలోచిస్తున్నారు.ప్రస్తుతం బీఆర్ఎస్‌లో కేసీఆర్ కుటుంబం నుంచే ముగ్గురు ఎమ్మెల్యేలు ఉన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావుతో పాటు మొదటినుంచి ఉద్యమంలో, పార్టీలో కొనసాగిన పద్మారావు, ప్రశాంత్ రెడ్డి లాంటి వాళ్లు ఉన్నారు. వీరితో పాటు పార్టీ కమిటెడ్‌గా పార్టీలో కొనసాగే వాళ్లు మరికొందరు ఉన్నారని బీఆర్ఎస్ భావిస్తోంది. ఏది ఏమైనా 15 నుంచి 18 మంది ఎమ్మెల్యేలు ఎట్టి పరిస్థితుల్లోనూ పార్టీని వీడే అవకాశం లేదని గులాబీ పార్టీ భావిస్తోంది. అదే జరిగితే బీఆర్ఎల్పీని కాంగ్రెస్‌లో విలీనం చేసుకోవడం సాధ్యంకాదు. వచ్చే ఎన్నికల వరకు పార్టీ మారిన ఎమ్మెల్యేలు అనైతికంగానే కొనసాగాల్సి వస్తుంది. దీనిపై కోర్టులో కేసులు.. స్పీకర్ వద్ద ఫిర్యాదులు కొనసాగుతూనే ఉంటాయి. ఈ రకమైన వ్యూహంతో ఫిరాయింపులను కట్టడి చేయడంతో పాటు ప్రభుత్వాన్ని టార్గెట్ చేయాలనే ఆలోచనతో కేసీఆర్ ఉన్నట్టు తెలుస్తోంది.

# క్రికెట్ అభిమానులకు పండగే..

ఆదివారం జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు, కార్యదర్శి దేవ్‌రాజ్, కోశాధికారి సీజే శ్రీనివాస్, కౌన్సిలర్ సునిల్ అగర్వాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగన్‌మోహన్ రావు మాట్లాడుతూ తెలంగాణ క్రికెటర్ల శ్రేయస్సు, ప్రగతిని దృష్టిలో పెట్టుకుని హెచ్‌సీఏ క్రికెట్ ఆపరేషన్స్ హెడ్‌గా మాజీ పేసర్ వెంకటేష్ ప్రసాద్‌ను నియమించేందుకు ఆయనతో చర్చలు జరుపుతున్నామని చెప్పారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌కు తగ్గట్టు త్వరలో కొత్త అంతర్జాతీయ స్టేడియం నిర్మించేందుకు ప్రభుత్వంతో చర్చలు జరపనున్నామని, సర్కార్ భూమిస్తే సులభంగా కట్టవచ్చు అన్నారు. అలానే రెండు, మూడు జిల్లా కేంద్రాల్లోనూ స్టేడియాల నిర్మించేందుకు కసరత్తు చేస్తున్నామని, టెండర్లు పిలిచి మహబూబ్‌నగర్ స్టేడియంలో టర్ఫ్ వికెట్, నిజామాబాద్ స్టేడియంకు చుట్టు ఫెన్సింగ్ వేయనున్నామని తెలిపాజూలై 8 నుంచి డొమిస్టిక్ సీజన్ ప్రారంభం.. ఈనెల 8 నుంచి డొమిస్టిక్ క్రికెట్ షెడ్యూల్ ప్రారంభమవనుందని కార్యదర్శి దేవ్‌రాజ్ చెప్పారు. అలానే మహిళల లీగ్ క్రికెట్‌ను కూడా ప్రారంభించేందుకు రోడ్ మ్యాప్ సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఉప్పల్ స్టేడియంలో మల్టీ లెవల్ పార్కింగ్ నిర్మించే ప్రణాళిక ఉందని పేర్కొన్నారు. కొత్త కోచ్‌లు, అంపైర్లు, గ్రౌండ్స్‌మెన్, స్కోరర్ల ఉద్యోగాల భర్తీ కూడా చేపట్టనున్నామని దేవ్‌రాజ్ తెలిపారు.

పెండింగ్ ఆడిట్లకు మోక్షం.. 2018 నుంచి పెండింగ్‌లో ఉన్న ఆడిట్లను ఆమోదించామని జగన్ మోహన్ రావు తెలిపారు. ఇవి బీసీసీఐకి పంపిస్తే, బీసీసీఐ నుంచి రావాల్సిన పెండింగ్ నిధులు కూడా రిలీజ్ అవుతాయని చెప్పారు. ఇక, పెండింగ్ బిల్లుల చెల్లింపుపై ఒక కమిటీని వేశామని, ఇందులో అపెక్స్ కౌన్సిల్ నుంచి ఒకరు, ఏజీ నుంచి ఒకరు, ఒక న్యాయవాది ఉంటారని చెప్పారు. వీరు విచారించి, బిల్లులు చెల్లింపులు చేస్తారని జగన్ మోహన్ రావు తెలిపారు.

# కాంగ్రెస్ సర్కార్ పై

## కేంద్ర మంత్రుల విమర్శలు..

ప్రోత్సహిస్తోందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ మోసపూరిత పార్టీలేనని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే పరిస్థితి లేదన్నారు కిషన్ రెడ్డి. సికింద్రాబాద్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ నైతిక విలువలకు తిలోదకాలు ఇచ్చి ఇతరపార్టీల గుర్తులపై గెలిచిన ఎమ్మెల్యేలను వారి పార్టీలోకి ఆహ్వానిస్తున్నారన్నారు. గతంలో ప్రజాస్వామ్యాన్ని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎలా అపహాస్యం చేశారో అదే తీరును కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి అవలంభిస్తున్నారన్నారు.ఇక ఇదే క్రమంలో కేంద్ర హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్ కాంగ్రెస్ తీరును తప్పుబట్టారు. తెలంగాణలో అసెంబ్లీకి ఎన్నికైన బీజేపీ ఎమ్మెల్యేలకు నిధులు మంజూరు చేయడం లేదని సీఎం రేవంత్ సర్కార్?పై ఫైర్ అయ్యారు. కేవలం కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలకు మాత్రమే నిధులు సమకూర్చడం సబబుకాదన్నారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ చేసిన తప్పులే ఇప్పుడు కాంగ్రెస్ చేస్తోందని ఆరోపించారు. బీజేపీ కూడా ఇదే విధంగా బీజేపీ పాలిత ప్రాంతాలకు మాత్రమే నిధుల ఇస్తామంటే అందుకు కాంగ్రెస్ పార్టీ ఏం సమాధానం చెబుతుందని ప్రశ్నించారు. ఎన్నికల వరకు రాజకీయాలని తమ నాయకుడు ప్రధాని మోదీ చెప్పిన మాటలను మరోసారి గుర్తు చేశారు. గెలిచిన తరువాత అందరినీ సమానంగా చూడాలన్నారు. ఇలాంటి సాంప్రదాయం సరైనది కాదని పద్దతి మార్చుకోవాలని సూచన చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్?పై కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో జనసేనతో కలిసి నడిచే విషయం కేంద్ర పెద్దలు, బీజేపీ అధిష్టానం చూసుకుంటుందని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, బీజేపీ జాతీయ అధ్యక్షులు కలిసి తీసుకునే నిర్ణయం ప్రకారం తాము నడుచుకుంటామని స్పష్టం చేశారు.

# .మెడికవర్ హాస్పిటల్లో 'ఉమెన్ ఆంకాలజీ' గ్లోబల్ సమిట్



నమస్తే హైదరాబాద్, శేర్లింగంపల్లి న్యూస్ : స్త్రీ జననేంద్రియ, రొమ్ము క్యాన్సర్, చికిత్స విధానాలపై అవగాహన కల్పించేందుకు హైటెక్సటీలోని మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్లో ఆదివారం 'ఉమెన్స్ ఆంకాలజీ'పై గ్లోబల్ సమ్మిట్ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ శాంత కుమారి, డాక్టర్ శరత్రెడ్డి, డాక్టర్ రవిచందర్లు ముఖ్య అతిథులుగా హాజరై సమ్మిట్ను ప్రారంభించారు. సదస్సులో భాగంగా మహిళలు ఎదర్కునే ఎండోమెట్రియల్, గర్భాశయ, రొమ్ము, అండాశయ క్యాన్సర్లపై ఆంకాలజీ నిపుణులు చర్చించారు. క్యాన్సర్ నివారణలో తాజా పరిశోధన ఫలితాలు, వినూత్న చికిత్స పద్ధతులు, ఉత్తమ అభ్యాసాలతో లోతుగా నిమగ్నమైన అంశాలను నిపుణులు తమ సలహాలు, సూచనలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ దవాఖానల నుంచి విచ్చేసిన 200ల మంది డాక్టర్లు పాల్గొన్నారు.

# బీహెచ్ఈఎల్ హో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1983-84 పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక.....



40ఏళ్ల తర్వాత హొనాటి ఉపాధ్యాయులతో కలిసి హొకలుసుకున్న పూర్వ విద్యార్థులు.....

నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి న్యూస్ : బీహెచ్ఈఎల్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1983-84 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తయిన 40 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులంతా ఒకచోట చేరి పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం బిహెచ్ఈఎల్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఉపాధ్యాయులను కలుసుకొని నాటి తీపి గుర్తులను పంచుకున్నారు.ఈ సందర్భంగా 1983-84 సంవత్సరంలో ఉపాధ్యాయులుగా పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు.వారు చదువుకున్న తరగతి గదులకు వెళ్లి నాటి స్మృతులు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ..40 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులంతా ఒక చోట చేరడం అభినందనీయమని, అదేవిధంగా ఈ సన్మాన కార్యక్రమం తమకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని అన్నారు. ముఖ్యంగా పూర్వ విద్యార్థులందరూ ముందు ముందు పలు సమాజ సామాజిక సేవ కార్యక్రమాలను నిర్వహించాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సూచించారు.అనంతరం పాఠశాలలో హాస్టల్ విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో పూర్ణ చందర్ రావు,అంజం రాజు,జె.శ్రీనివాస్,సి హెచ్ రమేష్,అశోక్ గౌడ్,సురేష్,తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న 64వ పూలమాల కార్యక్రమం





మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నిత్య పూలమాల కార్యక్రమం 64వ వారం ముఖ్య అతిథిగా శ్రీమతి కొన్నే మాధవి గౌడ్ చేతుల మీదగా పూలమాల కార్యక్రమం జరిగినది.గౌడ్ కుల హక్కుల పరిరక్షణ సమితి సంఘము యొక్క తెలంగాణ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలుగా ఎన్నికైనందున, ఘట్కేసర్ గౌడ్ సంఘం సభ్యులు శ్రీమతి మాధవి గౌడ్ నీ ఘనంగా సత్కరించారు. కొన్నే మాధవి గౌడ్ మాట్లాడుతూ తన వంతు కృషిగా గౌడ సంఘం కు రావలసిన అన్ని ఫలాలని వచ్చేలా చూస్తానని తెలిపారు.ఈ కార్యక్రమానికి సర్దార్ సర్వాయి పాపన్న యువజన సంఘం, గౌడ కుటుంబ సభ్యులు కార్యక్రమానికి విచ్చేసి ఘనవిజయం చేశారు.

# రామరాజు పల్లి గ్రామంలోని అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించిన నల్ల శ్రీరాములు



దేవరుప్పుల ( నమస్తే హైదరాబాద్) పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు దేవరుప్పుల మండలంలోని రామరాజు పల్లి గ్రామంలోని ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నారని తెలిపారు. సింగరాజు పల్లి గ్రామంలోని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్ని సమస్యలను అభివృద్ధి పనుల గురించి సమీక్ష నిర్వహించిన సమస్యలు అభివృద్ధి కార్య చరణ గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామని చెప్పడం జరిగింది. గత ప్రభుత్వం అభివృద్ధిని మరిచారని .ఎవరు ఎన్ని కుట్రలు చేసినా అభివృద్ధి తన లక్ష్యమని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారని తెలిపారు.

# హరియా కుటుంబ సభ్యులను పరామర్శించిన రాపాక సత్యనారాయణ, నల్ల శ్రీరాములు,



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో దేవరుప్పుల మండలంలోని చింత బాయ్  తండా గ్రామానికి చెందిన కొనిసోతూ హ రియా గత వారం క్రింద మృతి చెందగా ఆదివారం విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు తన నాయకులతో కలిసి మృతి చెందిన హరియా చిత్రపటానికి  పూలమాల వేసిన పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ  మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు , యువజన, నాయకులు, మహిళా నాయకురాలు , సోషల్ మీడియా ఇన్చార్జిల, తదితరులు పాల్గొన్నారు

# ఇంటి గుమ్మానికి ఎదురుగా  ట్రాన్స్‌ఫార్మర్






నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జూన్ 30: మండల పరిధిలోని వెంపటి గ్రామ కొత్త ఎస్సీ కాలనీలో పుల్లూరు ఎల్లయ్య, సుశీల ఇంటిముందు ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ తో నిత్యం సతమతమవుతూ ప్రాణాలను చేతిలో గడుపుతున్నారు. ఇంటిముందు ట్రాన్స్ఫార్మర్ ఉండడంతో వర్షాకాలం వస్తే ఎప్పుడు ఏమవుతుందోనని భయంతో కాలం వెలదీస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మా పిల్లలు ఇంటిముందు ఆడుకునే సమయంలో చాలాసార్లు షార్ట్ సర్క్యూట్ కావడంతో నిప్పు రవ్వలు పడిపోయాయని వాపోయారు. ఇది నా కుటుంబానికి భద్రత సమస్య అని, విద్యుత్ అధికారులు స్పందించి సాంకేతికంగా అనువైన ప్రదేశాన్ని చూసి అక్కడికి ట్రాన్స్ఫార్మర్ ను బదిలీ చేయాలని వేడుకుంటున్నారు.

# విద్యుత్తు ప్రైవేటీకరణకు కాంగ్రెస్ కుట్ర



నమస్తే హైదరాబాద్ :  హైదరాబాద్, జూన్ 30: విద్యుత్తు రంగాన్ని ప్రైవేటీకరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జీ జగదీశ్‌రెడ్డి విమర్శించారు. పైలెట్ ప్రాజెక్టుగా ఓల్డ్‌సిటీలో విద్యుత్తు బిల్లుల వసూళ్లను అదానీ కంపెనీకి అప్పగిస్తామని లీకులివ్వడం తొలిమెట్టని, అది పాతబస్తీకే పరిమితం కాదని, రాష్ట్రమంతా అమలవుతుందని చెప్పారు. ఇక విద్యుత్తు ఉద్యోగుల పాత్ర నామమాత్రమవుతుందని, వ్యవస్థ మొత్తం నాశనమవుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. దీనిపై విద్యుత్తు ఉద్యోగులు, వినియోగదారులు ఉద్యమించాల్సిన సమయం వచ్చిందని చెప్పారు.విద్యుత్తు బిల్లుల వసూలు కాంట్రాక్ట్ అంశంపై ప్రభుత్వం స్పష్టమైన వైఖరి తెలపాలని డిమాండ్ చేశారు. తెలంగాణభవన్‌లో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ విద్యుత్తు వ్యవస్థ ప్రైవేట్‌కు వెళ్తే సబ్సిడీలు, రైతులకు ఉచిత కరెంటు ఇక అమలు కాదని, వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెడతారని హెచ్చరించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వంపై ఒత్తిడి వచ్చినా విద్యుత్తు రంగాన్ని ప్రైవేట్‌కు అప్పగించడానికి కేసీఆర్ అంగీకరించలేదని గుర్తుచేశారు. ప్రధాని మోదీ కనుసన్నల్లోనే రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని, అందుకే మోదీ, అదానీ విధానాలను తెలంగాణలో రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్నారని విమర్శించారు. ఓల్డ్‌సిటీలో 45 శాతమే కరెంటు బిల్లులు వసూలవుతున్నాయని, అందుకే వసూలు బాధ్యతను అదానీ కంపెనీకి అప్పగిస్తున్నట్టు ఢిల్లీలో రేవంత్‌రెడ్డి చెప్పినట్టు మీడియాలో వార్తలు వచ్చాయని జగదీశ్‌రెడ్డి గుర్తుచేశారు. రేవంత్ మాటలు పూర్తి అబద్ధమని, పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఓల్టసిటీ నుంచి 97-98 శాతం వసూలయ్యాయని తెలిపారు. రేవంత్‌రెడ్డి చర్యలు ఓల్డ్‌సిటీ ప్రజలను అవమానించేలా ఉన్నాయని మండిపడ్డారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిందని, ఓల్డ్‌సిటీలో 200 యూనిట్లలోపే కరెంటు బిల్లు వచ్చే కుటుంబాలు ఎకువ ఉన్నాయని పేర్కొన్నారు. అలాంటప్పుడు బిల్లుల వసూలు ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వడం ఎందుకని ప్రశ్నించారు. బిల్లుల వసూలు చేతగాక ప్రైవేట్ వ్యక్తులకు ఇస్తున్నారా? లేక విద్యుత్తు రంగాన్ని ప్రైవేటుపరంచేయాలని చూస్తున్నారా? అని నిలదీశారు. సింగరేణి బొగ్గు గనుల వేలంలో డిప్యూటీ సీఎం భట్టి పాల్గొన్నారని, శ్రావణపల్లి బొగ్గు గని వేలాన్ని ఎందుకు ఆపలేదని నిలదీశారు. బీఆర్ఎస్ హయాంలో ఎప్పుడూ వేలంలో పాల్గొనలేదని స్పష్టంచేశారు. బొగ్గు గనులను లీజుకు తీసుకున్న కంపెనీలను తాము అనుమతించబోమని ఇప్పటికే బీఆర్ఎస్ స్పష్టంచేసిందని పేర్కొన్నారు. సమావేశంలో మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, బీఆర్ఎస్ నేతలు క్యామ మల్లేశ్, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

# విద్యార్థులకు గుడ్ న్యూస్.. ఇకపై అందులోనే డిజిటల్ పాఠాలు..



నమస్తే హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పూర్తి స్థాయి డిజిటల్ పాఠాలు అందించేందుకు టి-సాట్ నెట్వర్క్ ప్రణాళిక సిద్ధం చేసింది. 2024-25 విద్యా సంవత్సరానికి ఒకటి నుండి 10వ తరగతి విద్యార్థులకు పూర్తి స్థాయి పాఠ్యాంశాలు ప్రసారం చేసేందుకు షెడ్యూల్ ఖరారైంది. విద్యా శాఖ క్యాలండర్ ను అనుసరించి టి-సాట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి ప్రసారాలకు సంబందించి ఆదివారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. గత పదిహేను రోజులుగా బ్రిడ్జ్ కోర్స్ పాఠ్యాంశాలు ప్రసారం చేసిన టి-సాట్ 2024-25 విద్యా సంవత్సరానికి సంబందించి 223 పాఠశాలల పని రోజుల్లో 749 గంటల కంటెంట్ ను 1,498 పాఠ్యాంశ భాగాలుగా విద్యా ఛానల్ లో ప్రసారం చేస్తున్నట్లు సీఈవో వివరించారు.ప్రాథమిక విద్యకు సంబందించి తెలుగు, హిందీ, ఇంగ్లీష్, మ్యాథ్స్, సైన్స్ మరియు సోషల్ స్టడీస్ పాఠ్యాంశాల ప్రసారాలుంటాయని వేణుగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. పాఠశాలలు పని రోజుల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4.30 గంటల వరకు టి-సాట్ విద్య ఛానల్ లో విద్యార్థులకు అనుగుణంగా పాఠ్యాంశ ప్రసారాలుంటాయని, పాఠశాలల్లో ప్రత్యక్షంగా పాఠాలు వినలేని విద్యార్థులు ఆన్ లైన్ పాఠాలు వినేందుకు చక్కటి అవకాశం కల్పించామని సీఈవో గుర్తుచేశారు. పాఠ్యాంశాలు తెలుగు, ఇంగ్లీష్ తో పాటు ఉర్దూ భాషలోనూ అందుబాటులో ఉన్నాయని, తెలంగాణ వ్యాప్తంగా ఉన్న సుమారు 29,478 ప్రభుత్వ పాఠశాలల్లోని సుమారు 58,98,685 మంది విద్యార్థులు ఈ డిజిటల్ పాఠాలను సద్వినియోగం చేసుకోవాలని సీఈవో వేణుగోపాల్ రెడ్డి సూచించారు. పాఠ్యాంశాల కంటెంట్ టి-సాట్ శాటి లైట్ ఛానల్ విద్యతో పాటు టి-సాట్ యాప్, యూట్యూబ్ లోనూ అందుబాటులో ఉంటాయన్నారు.

# మన్ కీ బాత్'లో అరకు కాఫీ, కేరళ గొడుగుల ప్రస్తావన.. వికసిత్ భారత్ లక్ష్యం: మోదీ




నమస్తే హైదరాబాద్ :  మూడోసారి ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్'లో మాట్లాడారు. మోదీ 3.%ూ%లో ఇది తొలి మన్ కీ బాత్. పలు కీలక అంశాల్ని ప్రధాని మోదీ ఇందులో ప్రస్తావించారు. మన్ కీ బాత్ రేడియో కార్యక్రమం కొన్ని రోజులు ఆగింది కానీ.. మన్ కీ బాత్ స్ఫూర్తి దేశంలో వికసిస్తూనే ఉందన్నారు ప్రధాని మోదీ. దాదాపు నాలుగు నెలల తర్వాత ఆయన ఈ కార్యక్రమం ద్వారా జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ ప్రోగ్రామ్‌లో ఇది 111వ ఎపిసోడ్. అంతకుముందు ఫిబ్రవరిలో 110వ 'మన్ కీ బాత్' ప్రోగ్రామ్ చేశారు ప్రధాని మోదీ.'మన్ కీ బాత్' కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. మన్ కీ బాత్ కు సంబంధించి మూడు నెలల్లో లక్షల్లో సందేశాలు వచ్చాయన్నారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాల తర్వాత తప్పకుండా వస్తానని, మా ప్రభుత్వంపై ప్రజలు పూర్తి విశ్వాసం చూపించారు. అందుకే మీ అందరి మధ్య ఉన్నానని, వికసిత్ భారత్ కోసం కృషి చేస్తున్నామన్నారు.


మన్ కీ బాత్ ప్రోగ్రామ్‌లో ప్రస్తావనకు వచ్చిన అంశాలు ఇవే!ఆంధ్రా ప్రత్యేక కాఫీ గురించి ప్రధాని మోదీ ప్రస్తావించారు. అరకు ఏజెన్సీలో పండించే ప్రత్యేక కాఫీ గురించి ప్రధాని మోదీ దేశ ప్రజలకు చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా భారత్‌కు చెందిన ఎన్నో ఉత్పత్తులకు డిమాండ్ ఉందని, భారత్‌కు చెందిన ఏదైనా స్థానిక ఉత్పత్తి ప్రపంచవ్యాప్తం కావడం చూసినప్పుడు గర్వంతో నిండిపోయనన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లోని అల్లూరి సీతా రామరాజు జిల్లాలో అరకు కాఫీని అధిక మొత్తంలో పండిస్తారు. ఇది గొప్ప రుచి, సువాసనకు ప్రసిద్ధి చెందిందని మోదీ కొనియాడారు. స్థానిక ఉత్పత్తులకు ప్రజాదరణ పొందాలన్నారు.మన్ కీ బాత్ కార్యక్రమంలో లోక్‌సభ ఎన్నికలపై మాట్లాడారు. మన రాజ్యాంగం, దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలపై తమకున్న అచంచల విశ్వాసాన్ని వ్యక్తం చేసినందుకు దేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. 2024 ఎన్నికలు ప్రపంచంలోనే అతిపెద్ద ఎన్నికలు అన్న ప్రధాని.. ప్రపంచంలో ఏ దేశంలోనూ ఇంత పెద్ద ఎన్నికలు జరగలేదని, అందులో 65 కోట్ల మంది ఓట్లు వేశారు. దీని కోసం కృషి చేసిన ఎన్నికల కమిషన్‌తోప్పా ఓటింగ్ ప్రక్రియతో పాల్గొన్న ప్రతి ఒక్కరిని మోదీ అభినందించారు.టీ20 ప్రపంచ కప్ 2024 ఫైనల్‌లో భారత క్రికెట్ జట్టు అద్భుత ప్రదర్శనతో విజయం సాధించింది. ఈ విజయంతో 17 ఏళ్ల తర్వాత టీ20 ప్రపంచకప్‌ను టీమిండియా కైవసం చేసుకుంది. ఈ చారిత్రాత్మక విజయంపై సంతోషాన్ని వ్యక్తం చేశారు ప్రధాని మోదీ. భారత జట్టుకు శుభాకాంక్షలు తెలిపారు. తమదైన స్టైల్లో ట్రోఫీని మరోసారి ఇంటికి తీసుకొచ్చారు. భారత జట్టును చూసిన నేను గర్వపడుతున్నాను అంటూ చెప్పుకొచ్చారు. అలాగే టోక్యో ఒలింపిక్స్ గురించి ప్రధాని మోదీ మాట్లాడారు. టోక్యో ఒలింపిక్స్‌లో మన ఆటగాళ్ల ప్రదర్శన ప్రతి భారతీయుడి హృదయాన్ని గెలుచుకుందని మోదీ అన్నారు. టోక్యో ఒలింపిక్స్ నుంచి మన ఆటగాళ్లు పారిస్ ఒలింపిక్స్‌కు సిద్ధమవుతున్నారన్నారు. ఆటగాళ్లందరినీ కలుపుకుంటే, దాదాపు 900 అంతర్జాతీయ పోటీలలో పాల్గొన్నారు.

'మన్ కీ బాత్'లో ప్రధాని మోదీ ప్రత్యేక రకమైన గొడుగుల గురించి ప్రస్తావించారు. ఈ గొడుగులు మన కేరళలో తయారవుతున్నాయని తెలిపారు. కేరళ సంస్కృతిలో గొడుగులకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందన్నారు. అక్కడ అనేక సంప్రదాయాలు, ఆచారాలలో గొడుగులు ఒక ముఖ్యమైన భాగం. 'కర్తుంబి గొడుగులు' కేరళలోని అట్టప్పాడిలో తయారు చేయడం జరుగుతోంది. గొడుగులు చాలా అద్భుతంగా ఉంటాయి. ఈ గొడుగులను గిరిజన సోదరీమణులు తయారుచేస్తారు. ఈ గొడుగులకు దేశవ్యాప్తంగా డిమాండ్ ఉంది. ఆన్‌లైన్‌లో కూడా విక్రయిస్తున్నారని మోదీ వెల్లడించారు.జూన్ 30 చాలా ముఖ్యమైన రోజు అని ప్రధాని మోదీ అన్నారు. మన గిరిజన సోదరులు, సోదరీమణులు ఈ రోజును 'హల్ దే'గా జరుపుకుంటారు. ఈ రోజు విదేశీ పాలకుల దురాగతాలను తీవ్రంగా వ్యతిరేకించిన వీరుడు సిద్ధో-కన్హు అద్భుతమైన ధైర్యంతో ముడిపడి ఉందన్నారు. వేలాది మంది సంతాలీ సహచరులను ఏకం చేశారని, బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడారన్నారు. 1857లో భారతదేశ ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి రెండేళ్ళ ముందు అంటే 1855లో జరిగింది.జార?ండ్‌లోని సంతాల్ పరగణాలో మన గిరిజనులు విదేశీ పాలకులకు వ్యతిరేకంగా ఆయుధాలు చేపట్టినట్లు మోదీ గుర్తు చేశారు. రేడియో కార్యక్రమంలో పర్యావరణం, మొక్కలు నాటడంపై ప్రధాని నరేంద్ర మోదీ చర్చించారు. ప్రపంచంలో అత్యంత విలువైన సంబంధం ఏది అంటే పర్యావరణం అన్నారు . పేద, ధనిక అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ తమ తల్లి కోసం మొక్కలు నాటుతున్నారని, ఉద్యోగం చేసే మహిళ అయినా, గృహిణి అయినా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటుతున్నారని ప్రధాని అన్నారు. ఈ సంవత్సరం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక ప్రచారం ప్రారంభించడం జరిగిందన్న మోదీ, ఈ ప్రచారం పేరు %-% ఏక్ పీడ్ మా కే నామ్ అన్నారు. ప్రతి ఒక్కరు తమ తల్లి పేరు మీద మొక్కలు నాటాలని విజ్ఞప్తి చేశారు. 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ప్రధాని మోదీ తన తల్లిని గుర్తు చేసుకున్నారు. తల్లి పేరిట ఒక చెట్టును తప్పనిసరిగా నాటాలని ప్రధాని మోదీ అన్నారు. మా అమ్మ పేరు మీద కూడా ఓ చెట్టు నాటాను. మనందరి జీవితంలో తల్లికి అత్యున్నత స్థానం ఉంది. భూమి తల్లిని కూడా జాగ్రత్తగా చూసుకోండి. ఆమె కూడా మమ్మల్ని మా అమ్మలాగే చూసుకుంటుందని హితవు పలికారు. ఈ ఏడాది మే నెలలో తుర్క్‌మెనిస్థాన్‌లో జాతీయ కవి 300వ జయంతి వేడుకలు నిర్వహించామని ప్రధాని మోదీ తెలిపారు. ఈ సందర్భంగా ప్రపంచంలోని 24 మంది ప్రముఖ కవుల విగ్రహాలను తుర్క్ మెనిస్థాన్ అధ్యక్షుడు ఆవిష్కరించారు. ఈ విగ్రహాలలో ఒకటి గురుదేవ్ రవీంద్రనాథ్ ఠాగూర్ ఉందని గుర్తు చేశారు. ఇది గురుదేవ్ పట్ల గౌరవం, భారతదేశం పట్ల గౌరవం అన్నారు. జూన్ నెలలో రెండు కరేబియన్ దేశాలు సురినామ్ సెయింట్ విన్సెంట్, గ్రెనడైన్స్ తమ భారతీయ వారసత్వాన్ని ఉత్సాహంతో జరుపుకున్నారని ఆయన అన్నారు. సురినామ్‌లోని భారతీయ సంతతి ప్రతి సంవత్సరం జూన్ 5ని ఇండియన్ అరైవల్ డే, ఓవర్సీస్ డేగా జరుపుకుంటుందన్నారు.ఇటీవల జరుపుకున్న యోగా దినోత్సవం ప్రాముఖ్యత గురించి ప్రధాన మంత్రి మరోసారి ప్రస్తావించారు. ఇది జీవితానికి ఎంత ముఖ్యమైనదో చెప్పారు. ఈ నెల 10వ యోగా దినోత్సవాన్ని ప్రపంచమంతా ఎంతో ఉత్సాహంగా, ఉత్సాహంగా జరుపుకుందని తెలిపారు. జమ్మూకశ్మీర్‌లోని శ్రీనగర్‌లో నిర్వహించిన యోగా కార్యక్రమంలో పాల్గొన్నానని, కశ్మీర్‌లో యువతతో పాటు అక్కాచెల్లెళ్లు, కూతుళ్లు కూడా యోగా దినోత్సవంలో ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు.ఈరోజు జూన్ 30న ఆల్ ఇండియా రేడియో సంస్కృత బులెటిన్ ప్రసారమై 50 ఏళ్లు పూర్తి చేసుకుంటోందని ప్రధాని మోదీ అన్నారు. ఈ బులెటిన్ చాలా మందిని 50 సంవత్సరాలుగా సంస్కృతంతో నిరంతరం కనెక్ట్ చేసింది. ఆల్ ఇండియా రేడియో కుటుంబాన్ని అభినందించారు మోదీ. బెంగళూరు-కబ్బన్ పార్క్ ఉందని చెప్పారు. ఇక్కడి ప్రజలు ఈ పార్కులో కొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టారు. ఇక్కడ వారానికి ఒకసారి, ప్రతి ఆదివారం, పిల్లలు, యువకులు, పెద్దలు తమలో తాము సంస్కృతంలో మాట్లాడుకుంటారని ప్రధాని మోదీ తెలిపారు.ఇదొక్కటే కాదు, ఇక్కడ సంస్కృతంలోనే అనేక డిబేట్ సెషన్స్ కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనిని సమష్టి గుబ్బి జీ వెబ్‌సైట్ ద్వారా ప్రారంభించారు. కొద్ది రోజుల క్రితం ప్రారంభమైన ఈ ప్రయత్నం బెంగుళూరు ప్రజలలో చాలా త్వరగా ప్రాచుర్యం పొందింది. మనమందరం అలాంటి ప్రయత్నంలో పాలుపంచుకుంటే, ప్రపంచంలోని అటువంటి పురాతన, శాస్త్రీయ భాష నుండి మనం చాలా నేర్చుకోవచ్చని ప్రధాని మోదీ తెలిపారు.

# సినిమా




## ఈ నటిని గుర్తు పట్టారా?



పై ఫోటోలో ఉన్న నటిని గుర్తు పట్టారా? ఈ బ్యూటీ 1980-90ల కాలంలో పాపులర్ చైల్డ్ ఆర్టిస్ట్. ఎన్టీఆర్, ఏఎన్నార్, శోభన్ బాబు, చిరంజీవి, బాలకృష్ణ, రజనీకాంత్ తదితర హీరోల సినిమాల్లో బాల నటిగా నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఒక్క తెలుగులోనే దాదాపు వందకు పైగా సినిమల్లో చైల్డ్ ఆర్టిస్ట్ గా నటించిందామె. మేజర్ చంద్రకాంత్, హిట్లర్, రౌడీ అల్లుడు, సమర సింహారెడ్డి వంటి బ్లాక్ బస్టర్ సినిమాలు ఈ క్యూటీ ఖాతాలో ఉన్నాయి. ఇంకా గుర్తుకు రాలేదా? అయితే సమర సింహారెడ్డి సినిమాలో బాలకృష్ణ చెల్లెలిగా నటించింది. అందులో నడవలేక ఇబ్బంది పడే సోదరి పాత్రలో అందరిచేత కన్నీళ్లు పెట్టించింది. ముఖ్యంగా రైల్వే ట్రాక్ సీన్ చెబితే మీకు ఒక ఐడియా వచ్చి ఉంటుంది. ఆ అమ్మాయి పేరే శ్రేష్ఠ. సమర సింహా రెడ్డి తర్వాత సినిమా ఇండస్ట్రీకి దూరంగా ఉ న్న ఆమె మళ్ల ఇన్నాళ్లకు ఇలా మన ముందుకు వచ్చింది. ఇటీవల ఓ యూట్యూబ్ ఇంటర్వ్యూలో ఆమెను చూసిన వారందరూ షాక్ అయ్యారు. తను ఎవరో అన్న విషయాన్ని క్లారిటీగా చెబితే గానీ తెలియ లేదు. అంతలా ఆమె గుర్తుపట్టనంతగా మారిపోయారు.సమర సింహారెడ్డి తర్వాత చదువుకోసం సినిమాలు మానేసింది శ్రేష్ఠ. ఆ తర్వాత బీటెక్, ఎంటెక్ వంటి ఉన్నత చదువులు అభ్యసించింది. కొన్నేళ్ల పాటు అమెరికాలో ఉద్యోగం కూడా చేసింది. అయితే కొన్ని నెలల క్రితమే స్వదేశానికి తిరిగొచ్చేసింది. ప్రస్తుతం ఆమె తండ్రికి చెందిన భవన నిర్మాణ వ్యవహారాలు చూసుకుంటోంది.ఇటీవల శ్రేష్ఠ ఓ ఇంటర్వ్యూకు హాజరైంది. అందులో తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకుంది. మంచు మనోజ్‌తో ఆమెకు పెళ్లి కూడా చేయాలని అనుకున్నారట. అయితే కొన్ని కారణాల వల్ల అది కుదరలేదట. ప్రస్తుతానికైతే శ్రేష్ఠ సింగిల్‌గానే ఉన్నట్లు తెలుస్తోంది.

## 8 ఆకారంలో వాకింగ్ చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏంటో తెలిస్తే షాకవుతారు!




నడక వల్ల చాలా ప్రయోజనాలు ఉంటాయని అందరికీ తెలుసు. ప్రజలు తమ ఇష్టానుసారం ఉదయం లేదా సాయంత్రం వాకింగ్ చేస్తున్నారు. నడవడం వల్ల చర్మం మెరుపును పెంచడంతోపాటు సులభంగా బరువు తగ్గవచ్చు. చాలా మంది బరువు తగ్గడానికి నడకను ఎంచుకుంటారు. నడక కూడా ఫిట్‌నెస్‌ను పెంచుతుంది. రోజూ ఇలా నడవడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. కానీ ఇలాగే నడిస్తే రెట్టింపు ప్రయోజనం ఉంటుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. అదే 8 సంఖ్య ఆకారంలో నడిస్తే ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు నిపుణులు. దీనిని ఇన్ఫినిటీ వాక్ అని కూడా అంటారు. ఇలా చేయడం వల్ల ఎలాంటి లాభాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.బరువు తగ్గడం: ఈ సంఖ్య 8 ఆకారంలో ఉండటం వల్ల వేగంగా బరువు తగ్గే అవకాశం ఉంది. ఈ ఆకృతిలో నడవడం వల్ల శరీర భాగాలు, కండరాలన్నీ కదులుతాయి. కొవ్వు సులభంగా కరిగిపోతుంది. అందుకే తక్కువ సమయంలో వేగంగా బరువు తగ్గే అవకాశం ఉంది.బీపీ నియంత్రణ:

అధిక రక్తపోటు ఉన్నవారు ఈ ఆకారంలో నడవడం ద్వారా రక్తపోటును అదుపులో ఉంచుకోవచ్చని ఓ అధ్యయనం చెబుతోంది. ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఈ ఆకృతిలో నడవడం వల్ల గుండెపై భారం తగ్గుతుంది. ఒత్తిడి కూడా తగ్గుతుంది. అందుకే బీపీ కూడా అదుపులో ఉంటుంది.

కండరాలు ఎక్కువగా కదులుతాయి:

నిండు కడుపుతో నడవడం కంటే ఈ ఫిగర్ 8 ఆకారంలో నడవడం వల్ల కండరాలు ఎక్కువగా పనిచేస్తాయి. వెనుకకు, ముందుకు వంగడం వల్ల పొట్ట దగ్గర కండరాలు, తొడల కండరాలు బలపడతాయి. ఎలాంటి దెబ్బలైనా తట్టుకోగలవు. ఫిట్‌నెస్‌ను పెంచుతుంది. కొవ్వు కరుగుతుంది.

శరీర సమతుల్యతను మెరుగుపరుస్తుంది:

ఫిగర్ ఎనిమిది ఆకారంలో నడవడం ఒక వ్యక్తి ఆనందాన్ని పెంచుతుంది. అంతే కాకుండా టర్న్ తీసుకునేటప్పుడు బాడీ బ్యాలెన్స్ తప్పి కిందపడే అవకాశం ఉంది. ఇలా చేయడం వల్ల శరీర సమన్వయం పెరుగుతుంది. ఒత్తిడి, ఆందోళన కూడా తగ్గుతాయి.

(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణుల సలహాలు, సూచనల మేరకు అందించడం జరిగింది. ఏవైనా సందేహాలు ఉంటే నిపుణులను సంప్రదించాలని సూచిస్తున్నాము.)

## మీ ముఖంపై ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా?



శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరగడం వల్ల ప్రమాదమేనన్న విషయం వైద్యులు పదేపదే చెబుతుంటారు. కొలెస్ట్రాల్ గురించి తెలుసుకోవాలంటే లిపిడ్ పరీక్ష ద్వారా మాత్రమే తెలుసుకోవచ్చు. కానీ శరీరంలో %ాణూ% అంటే చెడు కొలెస్ట్రాల్ పెరగడం మొదలవుతుందని సూచించే కొన్ని లక్షణాలు శరీరంపై కనిపిస్తాయి. ఈ లక్షణాలను సరైన సమయంలో అర్థం చేసుకుంటే, జీవనశైలి, ఆహారంలో మార్పుల ద్వారా వాటిని నియంత్రించవచ్చు. మీరు ముఖంపై అలాంటి గుర్తులు కనిపిస్తే, ఖచ్చితంగా మీ కొలెస్ట్రాల్ చెక్ చేసుకోండి.చర్మం పసుపు: ముఖంపై పసుపు రంగు కనిపిస్తే అది రక్త ప్రసరణ సరిగా జరగకపోవడం వల్ల వస్తుంది. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరిగినప్పుడు అది రక్త ప్రసరణను అడ్డుకుంటుంది. దీని కారణంగా చర్మంపై పసుపు రంగు కనిపించడం ప్రారంభమవుతుంది.

ముఖం మీద గడ్డలు కనిపిస్తున్నాయి: కొన్నిసార్లు ముఖంపై చిన్న చిన్న గడ్డలు కనిపిస్తాయి. నొప్పి లేకుండా జరిగేది. అలాంటి చిన్నపాటి గడ్డలను విస్మరిస్తుంటారు. కానీ సాధారణంగా కళ్ల చుట్టూ ఏర్పడే ఈ గడ్డలు అధిక చెడు కొలెస్ట్రాల్ అని అర్థం.

కళ్ళు చుట్టూ పసుపు మచ్చలు: చెడు కొలెస్ట్రాల్ పెరిగినప్పుడు, కళ్ల చుట్టూ లేత పసుపు రంగు దద్దుర్లు, కొన్ని చిన్న పసుపు మొటిమలు కనిపిస్తాయి. ఇలాంటి లక్షణాలు కనిపించినట్లయితే చెడు కొలెస్ట్రాల్ పెరగడానికి సంకేతాలుగా గుర్తించండి.

ముఖం మీద వాపు: ముఖం మీద వాపు రావడానికి చాలా కారణాలు ఉండవచ్చు. కానీ కొన్నిసార్లు చెడు కొలెస్ట్రాల్ పెరగడం వల్ల కూడా ఈ వాపు వస్తుంది. దీని వల్ల ముఖం ఉబ్బినట్లు కనిపిస్తుంది. లేదా చర్మం పూర్తిగా పొడిబారుతుంది.

## రోహిత్ సేనపై కాసుల వర్షం..




ప్రతిష్ఠాత్మక 9వ ఎడిషన్ టీ20 ప్రపంచకప్‌ను గెలుచుకుని భారత క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్లో దక్షిణాఫ్రికాను ఓడించి రోహిత్ సేన రికార్డు స్థాయిలో రెండోసారి టీ20 ప్రపంచకప్‌ను గెలుచుకుంది. ఈ ఛాంపియన్ ప్రదర్శనకు గానూ టీమ్ ఇండియా ఐసీసీ నుంచి మొత్తం రూ.22.76 కోట్లు ప్రైజ్ మనీగా అందుకుంది. ఇప్పుడు ప్రపంచ క్రికెట్‌కు బిగ్ బాస్ అయిన బీసీసీఐ.. తన ఛాంపియన్ టీమ్‌కి భారీ నజరానా ప్రకటించి యావత్ ప్రపంచాన్ని ఉలిక్కిపడేలా చేసింది. రోహిత్ సేనకు ఒకటి కాదు రెండు కాదు ఏకంగా రూ.125 కోట్లు బహుమతిగా ప్రకటించింది బీసీసీఐ. దీనికి సంబంధించిన సమాచారాన్ని బీసీసీఐ సెక్రెటరీ జైషా సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు .. '9వ టీ20 ప్రపంచకప్ గెలిచిన టీమ్ ఇండియాకు రికార్డు స్థాయిలో 125 కోట్ల బహుమతి ప్రకటించడం ఆనందంగా ఉంది. టోర్నమెంట్‌లో భారత జట్టు అద్భుతమై ప్రతిభ, పట్టుదల, క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించింది. అత్యుత్తమ ప్రదర్శన చేసిన ఆటగాళ్లు, కోచ్‌లు, అభిమానులందరికీ అభినందనలు' అని జైషా ట్వీట్ చేశారు.టీ20 ప్రపంచకప్ చాంపియన్‌గా నిలిచిన టీమ్ఇండియాకు బీసీసీఐ రికార్డు మొత్తాన్ని బహుమతిగా ప్రకటించి యావత్ ప్రపంచ క్రికెట్‌ను ఆశ్చర్యపరిచింది. ఇంతకు ముందు ఏ ఛాంపియన్ జట్టు ఈ స్థాయిలో ప్రైజ్ మనీ అందుకోలేదు. భవిష్యత్తులో కూడ అందుకునే అవకాశం దాదాపు లేదు. టీ20 ప్రపంచకప్‌కు ఎంపికైన టీమిండియా, జట్టు సహాయక సిబ్బందికి మొత్తం రూ.125 కోట్లు బహుమతిగా ప్రకటించారు. టీ20 ప్రపంచకప్ తొలి ఎడిషన్‌లో ఈ టీమ్ ఇండియా గెలిచినప్పుడు బీసీసీఐ ఇచ్చిన ప్రైజ్‌కి, ఇప్పుడు ఇస్తున్న ప్రైజ్‌కి మధ్య చాలా తేడా ఉంది. 2007లో దక్షిణాఫ్రికాలో జరిగిన తొలి టీ20 ప్రపంచకప్‌లో ధోనీ నాయకత్వంలో భారత్ విజేతగా నిలిచింది. ఫైనల్ మ్యాచ్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను ఓడించిన టీమిండియా ఒక్కో ఆటగాడికి బీసీసీఐ 2 కోట్ల రూపాయల నగదు బహుమతిని అందజేసింది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9347445050,RNI APTEL/2012/45237..